జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గిరిజన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరముందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. అందుకనుగుణంగా 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ, అయినా ఇప్పటివరకు ప్రక్రియను ప్రారంభించలేదని విమర్శించారు. గురువారం అసెంబ్లీ ఆవరణలోని సిఎల్‌పి కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో ఏడేండ్లుగా విద్య, ఉద్యోగాల్లో గిరిజనులు అణిచివేతకు గురవుతున్నారని చెప్పారు. అటవీ హక్కుల చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చి పోడు భూములకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు వస్తున్న నేపథ్యంలో రిజర్వేషన్లు కల్పించకపోతే ఎస్టీలు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజనుల జీవితాలతో ఆటలాడకుండా వారికి వెంటనే 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై ఆయన సిఎం కెసిఆర్‌కు లేఖ రాశారు.

బాల్క సుమన్‌పై విచారణ
ఎమ్మెల్యే జగ్గారెడ్డి హెచ్చరిక

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ ఉద్యమంలో ఎమ్మెల్యే బాల్కసుమన్ కొంత మంది విద్యార్థులను చంపినట్టు ఆరోపణలున్నాయనీ, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటిపై విచారణ జరిపిస్తామని ఎమ్మెల్యే జగ్గారెడ్డి చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ యువ నేతలు మానవతారాయ్, వెంకట్, కేతురి వెంకటేష్ ,విజయ్, చెనగాని దయాకర్, బాలలక్ష్మి, చందనారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. యూనివర్సిటీలో రాహుల్ గాంధీ పర్యటన అనుమతిపై ఇప్పటి వరకు రిజిస్ట్రార్ స్పష్టత ఇవ్వలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ జాతీయ నేతలకు కూడా అనుమతి ఇవ్వరా? అని ప్రశ్నించారు. అనుమతి ఇస్తే సంతోషమనీ, ఇవ్వకపోతే ఏం చేయాలో తమకు తెలుసనని హెచ్చరించారు.ఇలాంటి అంశంపై త్వరలో విద్యార్థి సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు.

ఆచార్య ఎన్‌జి రంగా వర్సిటీతో విట్ ఒప్పందం

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

ఆచార్య ఎన్ జి రంగా విశ్వవిద్యాలయం (ఎఎన్‌జిఆర్‌ఎయు), విట్ ఎపి విశ్వవిద్యాలయం మధ్య అవగాహన ఒప్పందం జరిగింది. బుధవారం గుంటూరులోని ఎఎన్‌జిఆర్‌ఎయు అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో ఈ ఒప్పందం జరిగింది. వ్యవసాయరంగంలో స్మార్ట్ ఫార్మింగ్‌పై పరిశోధనలే ప్రధాన లక్ష్యంగా ఈ భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ఆ సంస్థలు తెలిపాయి ఎఎన్‌జిఆర్‌ఎయు వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏ.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ ఫార్మింగ్‌లోని పరిశోధన సవాళ్లు, డ్రోన్‌ల వినియోగం, వ్యవసాయానికి సంబంధించిన వివిధ అప్లికేషన్‌లలో రోబోల అవసరం ఉందనీ, ఈ తరహా పరిశో ధనలతో రైతుల యొక్క ఆదాయాన్ని పెంచడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. విట్ ఎపి విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి. కోటారెడ్డి మాట్లాడుతూ.. రైతులకు చేస్తున్న సేవలకు ఎఎన్‌జిఆర్‌ఎయు బృందాన్ని అభినందించారు. విట్ ఎపి చేసిన పరిశోధనలు, సాధించిన విజయాలను తెలియచేసారు. వ్యవసాయరంగంలో ప్రచురించిన వివిధ పరిశోధనాత్మక పత్రాలు, పేటెంట్ల వివరాలను డాక్టర్ సుమతి వివరించారు. విట్ ఎపి విద్యార్థులు, అధ్యాపక బృందంచే రూపొందించబడిన రెండు ఆటోమేటెడ్ రోబోట్‌లు టిఎఆర్‌ఎస్, విఐఎస్‌యులపైనా వివరించారు. విట్ ఎపి స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ డీన్ డా॥ ఎస్.వి. సుధ, డా॥ అజిత్ జబీల్సన్ భవిష్యత్తులో ఈ అవగాహనా ఒప్పందం ద్వారా జరగబోయే పరిశోధనలపై ఈ కార్యక్రమంలో పాల్గొన్న బందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌జిఆర్‌ఎయు ప్రొఫెసర్లు టి.గిరిధర కృష్ణ, (రిజిస్ట్రార్), కె.ఎల్లరెడ్డి, (డీన్ - అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ టెక్నాలజీ), ఎ.ప్రతాప్ కుమార్ రెడ్డి, (డీన్-అగ్రికల్చర్), మార్టిన్ లూథర్, (డీన్ - విద్యార్థి వ్యవహారాలు), జి.రామారావు, (డీన్ - పిజి అధ్యయనాలు), టి.నీరజ (డీన్ - కమ్యూనిటీ సైన్స్) పాల్గొన్నారు.

ఫెడరల్ ఫ్రంట్ అన్నది కెసిఆరే...

- కమ్యూనిస్టులు అది కోరుకుంటున్నారన్నది సరికాదు
- ప్రత్యామ్నాయ ఎజెండా అంటే నయాఉదారవాద విధానాలనూ వ్యతిరేకించాలి
- రాష్ట్రాలపై మోడీ సర్కారు దాడి
- పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్రమే తగ్గించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్‌లో బుధవారం నిర్వహించిన టిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సభలో ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కెసిఆర్ తన విధానాల గురించి మాట్లాడుతూ బిజెపిపైన విమర్శలు ఎక్కుపెట్టడం సంతోషకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. బిజెపి ఈ దేశానికి నష్టం చేస్తుందని, దాని పరిపాలన బాగోలేదని, దేశాన్ని అభివృద్ధి చేసేందుకు తగిన శ్రద్ధ చూపడంలేదంటూ చెప్పడం సరైందేనని పేర్కొన్నారు. కానీ ఫ్రంట్‌ల విషయంలో కెసిఆర్ భిన్నమైనట్టు, కమ్యూనిస్టులు ఫ్రంట్‌లు కావాలని కోరితే అట్లా కాదనీ, ప్రత్యామ్నాయ ఎజెండా కోసం తానే సలహా ఇచ్చానని చెప్పడం అబద్ధమని విమర్శించారు. ఈ మేరకు గురువారం తమ్మినేని ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవలి కాలంలో యునైటెడ్ ఫ్రంట్, నేషనల్ ఫ్రంట్, ఫెడరల్ ఫ్రంట్ అని మాట్లాడింది కెసిఆరేనని గుర్తు చేశారు. దానికి భిన్నంగా దేశ స్థాయిలో ఎన్నికలకు ముందు ఫ్రంట్‌ల వల్ల ఉపయోగం లేదని, వాటి ఏర్పాటుకు వ్యతిరేకమని సిపిఎం పదే పదే చెబుతుందని వివరించారు. కానీ దానికి పూర్తి తల్లకిందులుగా ఫ్రంట్‌ల కోసం కమ్యూనిస్టులు ఆరాట పడుతున్నట్టు, దానికి ఆయన వ్యతిరేకమని చెప్పడంతోపాటు ప్రత్యామ్నాయ ఎజెండా కోసం మాట్లాడుతున్నానని చెప్పడం సరైంది కాదని తెలిపారు. ఇది ఆయన టెంపరితనానికి నిదర్శనమనీ, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ ఎజెండా అంటే మతోన్మాదాన్ని వ్యతిరేకించడం, మతపిచ్చిగాళ్లను విమర్శించడం మంచిదేనని తెలిపారు. కానీ కెసిఆర్ అనుసరిస్తున్న ఆర్థిక విధానాల మాటేమిటని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలోనూ నయా ఉదారవాద విధానాలే అమలవుతున్నాయని గుర్తు చేశారు. ఆ విధానాలను వ్యతిరేకించే విధంగా కెసిఆర్ ముందుకు రావాలని కోరారు. అదే రకంగా రాష్ట్రాభివృద్ధికి ఆయన అనుసరించే విధానాలపైనా స్పష్టత ఉండాలని సూచించారు. కొన్ని పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు మాత్రమే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాయనుకుంటే పొరపాటని తెలిపారు. దానాలు, ధర్మాలు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయబోవని స్పష్టం చేశారు. భూమి, ఉద్యోగం, పరిశ్రమల కల్పన వంటి విషయాల్లో రాష్ట్రం సాధించిన ప్రగతి చాలా తక్కువని పేర్కొన్నారు. ఇలాంటి వాటికి సంబంధించి దీర్ఘకాలిక ప్రణాళికపైనా కెసిఆర్ దృష్టిపెట్టడం మంచిదని సూచించారు.

పెట్రోల్ ధరల పెంపుపై మోడీ వ్యాఖ్యలు అవాస్తవం

పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విధానాలు, వసూలు చేస్తున్న పన్నులే కారణమంటూ ప్రధాని నరేంద్రమోడీ ప్రకటించడం దారుణమనీ, ఆ వ్యాఖ్యలు పచ్చి అబద్ధమని తమ్మినేని వీరభద్రం విమర్శించారు. వాస్తవానికి పెట్రోల్, డీజిల్ ధరలను వరుసగా పెంచేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుమతిస్తున్నదని గుర్తు చేశారు. వారం రోజుల్లోనే ఆ ధరలను ఎనిమిది సార్లు పెంచిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు, ఉప ఎన్నికలు జరిగితే రెండు నెలలపాటు వాటి ధరలను పెంచడం లేదని తెలిపారు. ఆ భారమంతా ఒకేసారి ప్రజానీకంపై మోపడానికి మోడీ సర్కారు ప్రయత్నిస్తున్నదని వివరించారు. అందుకే రోజూ పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతున్నారని విమర్శించారు. పెట్రో ఉత్పత్తులపై దాదాపు ఏటా మూడు లక్షల కోట్ల రూపాయల ఆదాయం కేంద్రానికి వస్తున్నదని పేర్కొన్నారు. అందులో 49 శాతం వాటా రాష్ట్రాలకు న్యాయబద్ధమైన హక్కుగా రావాలని తెలిపారు. ఆ వాటాను కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని వివరించారు. సెస్‌ల రూపంలో దాన్ని వసూలు చేయడం వల్ల నేరుగా కేంద్ర ఖజానాకు ఆ నిధులు వెళ్తున్నాయని పేర్కొన్నారు. పన్నుల రూపంలో వసూలు చేస్తే రాష్ట్రాలకు 49 శాతం వాటా ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. అలా చేయకుండా సెస్ రూపంలో వసూలు చేయడంతో రాష్ట్రాలు ఆదాయాన్ని కోల్పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంత మోసం, దగాకు పాల్పడుతున్న మోడీ ప్రభుత్వం రాష్ట్రాలకు వ్యతిరేకంగా కుట్ర చేస్తున్నదని విమర్శించారు. మళ్లీ రాష్ట్రాలపైనే దాడి చేయడం దారుణమని పేర్కొన్నారు. ఇప్పటికైనా పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆయన డిమాండ్ చేశారు.

మూడ్రోజుల పాటు మోస్తరు వర్షాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల పాటు అక్కడక్కడ తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు పడే అవకాశమున్నది. ఈ మేరకు గురువారం హైదరాబాద్ వాతావరణ కేంద్రం సంచాలకులు నాగరత్న ఒక ప్రకటన విడుదల చేశారు. కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడొచ్చని తెలిపారు. గాలిలో తేమ శాతం తగ్గిందనీ, రాబోయే నాలుగు రోజుల పాటు ఆదిలాబాద్, కొమురంభీం, మంచిర్యాల, నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో వడగాలులు వీచే అవకాశముందని హెచ్చరించారు. కాగా బోరజ్ (ఆదిలాబాద్), జక్రాన్ పల్లి (నిజామాబాద్)లో అత్యధికంగా 45.1 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయింది. నేరెళ్ల (జగిత్యాల), జైనాథ్ (ఆదిలాబాద్), ఎండపల్లి (జగిత్యాల), ఆలూరు (నిజామాబాద్)లో 45 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

IN THE COURT OF THE HON'BLE XIV ADDL DISTRICT & SESSIONS JUDGE, R.R. DISTRICT L.B. NAGAR
O.S.No. 1064 OF 2019
BETWEEN:
MOHAMMED LATEEF
Plaintiff
AND
N. SIVA RAM PRASAD and others
Defendants
NOTICE
TO,
SRI. MALLIKARJUN MANDHRE
S/o SRI. BALRAM MANDHRE,
Aged about 42 years, Occ: Private Employee R/o H. No. 7-5-96, Venkateshwara Colony, MBNR Town and District, T.S.
DEFENDANT NO 4
Take notice that above said plaintiffs has filed suit in above said court for suit for specific performance the same has been posted on 8-6-2022 if any objection regarding the above said suit may approach the above said court by person or by pleader or else the above said matter will heard and decided as ex- party.
(By order of Honble court)
Thanking you yours
M.R. MOHAMMAD IRFAN
B.A.L., L.L.B.,
ADVOCATE
High court at Hyderabad STANDING COUNSEL FOR GHMC EX STANDING COUNSEL FOR WAKF BOARD
Office at # 16-7-739 to 740, CHADERGAHT OSMANPURA NEAR THUMBAY HOSPITAL MALAKPET, Hyderabad - 500 024, T.S.
Cell NO 9849099506

మానసిక వికలాంగురాలిపై లైంగికదాడి
గర్భం దాల్చడంతో వెలుగులోకి..

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మానసిక వికలాంగురాలిపై ఎఆర్ కానిస్టేబుల్‌తో పాటు, బాధితురాలి పెద్దనాన్న సైతం లైంగికదాడికి పాల్పడ్డారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని చంద్రశేఖర్‌నగర్ కాలనీలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలిలా ఉన్నాయి.. మతిస్థిమితం లేని యువతి (22) కాలనీలోని తన పెద్దమ్మ మల్లపూర్తి రామవ్వ వద్ద ఉంటోంది. అయితే ఆ యువతి వద్దకు కొన్ని రోజులుగా ఏఆర్ కానిస్టేబుల్ చంద్రకాంత్ వస్తుండేవాడు. ఈ క్రమంలో ఆమెపై లైంగికదాడికి పాల్పడటంతో ఆమె గర్భం దాల్చింది. అలాగే బుధవారం రాత్రి 11గంటల సమయంలో యువతి పెద్దనాన్న మల్లాపూర్తి పెద్ద గంగారం సైతం లైంగిక దాడికి పాల్పడుతుండగా స్థానికులు గమనించారు. దానికి రామవ్వ పూర్తిగా సహకరించినట్టు కాలనీవాసులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి సబ్బని లత.. కాలనీ వాసులతో పాటు, స్థానిక కార్పొరేటర్ భర్త వినోద్‌కుమార్‌తో కలిసి నిజామాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు రూరల్ ఎస్ఐ లింబాద్రి తెలిపారు. ప్రస్తుతం చంద్రకాంత్‌ను అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఫిర్యాదు చేసిన అనంతరం లత మాట్లాడుతూ.. 'రక్షించాల్సిన పోలీసులే.. తప్పుచేస్తే ఇక ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. ఏఆర్ కానిస్టేబుల్ చంద్రకాంత్‌ను వెంటనే సస్పెండ్ చేసి, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

బాలికపై లైంగికదాడి..

ఐదేళ్ల బాలికపై మైనర్ బాలుడు లైంగికదాడికి పాల్పడిన ఘటన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాలుగో పోలీస్‌స్టేషన్ పరిధి కోటగల్లి ప్రాంతంలో ఆలస్యంగా వెలుగుగుజూసింది. ఇంటి వద్ద ఆడుకుంటున్న ఐదేండ్ల బాలికపై 15 ఏళ్ల బాలుడు మంగళవారం లైంగికదాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకు అదేరోజు ఫిర్యాదు చేశారు. బాలుడిని పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకొని మైనర్ కావడంతో ఫోక్సో చట్టంతో పాటు మరికొన్ని సెక్షన్ల కింద కేసు నమోదు చేసి బాలుడిని కోర్టులో హాజరుపరచగా మైనర్ కావడంతో జువైనల్ హోంకు తరలించాలని కోర్టు తీర్పునిచ్చినట్టు తెలిసింది.

ఐఐఐటి భాగస్వామ్యంతో స్టార్టప్ స్టూడియో ప్రోగ్రామ్ ఆప్టమ్ వెల్లడి

ప్రజాశక్తి - హైదరాబాద్

ఇంటర్నేషనల్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, హైదరాబాద్ (ఐఐఐటి) భాగస్వామ్యంతో ఆప్టమ్ స్టార్టప్ స్టూడియో ప్రోగ్రామ్‌ను ఆవిష్కరించింది. దీన్ని తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, ఐటి శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, ఆప్టమ్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ఫిల్ మెక్ కాయ్ లాంచనంగా ప్రారంభించారు. ఆరోగ్య రంగం ఎదుర్కొంటున్న కొన్ని కఠిన సమస్యలకు పరిష్కారాలను సాధించి వాల్యూ డెలివరీని ముమ్మరం చేసే వినూత్న ఆలోచనలు, స్టార్టప్‌లను గుర్తించడం ఆప్టమ్ స్టార్టప్ స్టూడియో లక్ష్యమని తెలిపింది. అమెరికా, ఐర్లాండ్‌లలో ఇప్పటికే ఉన్న ఈ కార్యక్రమాన్ని భారత్‌లోకి విస్తరించినట్లయ్యిందని వెల్లడించింది.

నిధులు మంజూరైనా జాప్యమెందుకు?

- అధికారులను ప్రశ్నించిన సిఎం కెసిఆర్
- నల్లగొండ పర్యటనలో నుడా అభివృద్ధిపై సమీక్షా సమావేశం
- ఎమ్మెల్యే లింగయ్య కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నల్లగొండ పట్టణాభివృద్ధి, సాగర్ అభివృద్ధికి నిధులు మంజూరైనా పనుల్లో ఇంకా జాప్యమెందుకు చేస్తున్నారని, వెంటనే పనులు ప్రారంభించి వేగవంతంగా పూర్తిచేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. గురువారం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లిలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తండ్రి నర్సింహ సంతాపసభకు సిఎం హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం నల్లగొండ పట్టణాభివృద్ధిపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సిఎం కెసిఆర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

నుడా అభివృద్ధిపై సమీక్ష

నల్గొండ టౌన్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారులను ఆదేశించారు. గురువారం నార్కట్‌పల్లిలో నల్గొండ కమిషనర్ రమణాచారి తదితరులతో కలసి నల్లగొండ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (నుడా) అభివృద్ధి పనుల పురోగతిపై సిఎం సమీక్ష నిర్వహించారు. గతంలో ఆదేశించిన మేరకు పనులు ఎంతవరకు వచ్చాయని ఆరా తీశారు. ఇప్పటికే ప్రారంభమైన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను సిఎం పర్యవేక్షించారు. ఫొటోలు నివేదికల ద్వారా పనుల పురోగతిని పరిశీలించారు. నల్లగొండ కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, మున్సిపల్ కమిషనర్ రమణాచారి, ఇతర అధికారులు పనుల పురోగతిపై సిఎంకు వివరించారు. నల్లగొండ టౌన్‌లో అత్యాధునిక హంగులతో, ఆహ్లాదకరమైన రీతిలో 'నల్లగొండ కళాభారతి' సాంస్కృతిక కేంద్రాన్ని 2000 మంది సామర్థ్యంతో తీర్చిదిద్దాలన్నారు. విరివిగా మొక్కలు నాటడంతో పాటు, రహదారుల విస్తరణ, తదితర కారణాలతో తొలగిస్తున్న పెద్ద పెద్ద వృక్షాలను ట్రాన్స్ లొకేషన్ చేస్తున్నామని కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సిఎంకు వివరించారు.

అదే సమయంలో నాగార్జున సాగర్ అభివృద్ధి పనులపై సిఎం ఆరా తీశారు. సాగర్‌తో పాటు ఆలియా, నందికొండ మున్సిపాలిటీల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పురోగతి గురించి ఎమ్మెల్యే భగత్‌ను సిఎం అడిగారు. వీటికి సంబంధించిన నిధులు మంజూరై చాలా రోజుల య్యాయనీ, పనులు వేగవంతం చేయాలని సిఎం సూచించారు. మిర్యాలగూడలో కోర్టు నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే భాస్కర్ రావు చేసిన విజ్ఞప్తికి సిఎం సానుకూలంగా స్పందించారు. సమీక్షా సమావేశంతో పాటు సంతాప సభలో సిఎం వెంట మంత్రులు కేటీఆర్, జగదీష్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, నోముల భగత్, ఎమ్మెల్సీ కోటి రెడ్డి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ మందాడి సైది రెడ్డి తదితరులు ఉన్నారు.

12 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు పట్టివేత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం కన్నెపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.24 లక్షల విలువైన 12 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని రవాణా చేస్తున్న అజయ్ సుభాష్‌ను అరెస్ట్ చేశారు. గురువారం బెల్లంపల్లి ఎసిపి ఎడ్ల మహేష్ తాండూరు సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. జనకపూర్ క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా.. అనుమానాస్పదంగా బొలెరో వాహనం కొద్ది దూరంలో నిలిపి డ్రైవర్ పారిపోయాడని తెలిపారు. ఆ వాహనంలో 50 కిలోల బరువున్న 22 నకిలీ పత్తి విత్తనాల సంచులు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. మంచిర్యాలకు చెందిన పులికొండ యశ్వంత్ వెంకటకృష్ణ కుమార్ గన్నీ సంచుల వ్యాపారం చేస్తుండేవాడని, వ్యాపారంలో వచ్చిన నష్టాన్ని పూడ్చుకునేందుకు నకిలీ పత్తి విత్తనాల వ్యాపారం చేస్తున్నాడని తెలిపారు. ఈ క్రమంలోనే వెంకటకృష్ణ డ్రైవర్లు అజయ్, సుభాష్ కర్నాటకలోని సింగనూర్ వెళ్లి 12 క్వింటాళ్ల గ్లైఫోసెట్ విత్తనాలను బొలెరో వాహనంలో మంచిర్యాలకు తీసుకొచ్చారన్నారు. అక్కడి నుంచి కన్నెపల్లికి తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారని చెప్పారు. ఈ అక్రమ దందాలో ప్రమేయం ఉన్న మరింత మంది కోసం విచారణ చేపడుతున్నట్టు ఎసిపి తెలిపారు. నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోతున్నారని, వాటి బారిన రైతులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిషేధిత పత్తి విత్తనాలు పట్టుకోవడంలో కృషి చేసిన తాండూర్ సిఐ జగదీశ్, కన్నెపల్లి ఎస్ఐ సురేశ్‌వర్మను ఆయన అభినందించారు. విలేకరుల సమావేశంలో తాండూర్ ఎస్ఐ కిరణ్‌కుమార్, మాదారం ఎస్ఐ సమ్మయ్య, భీమిని ఎస్ఐ వెంకటేష్, సిబ్బంది [illegible] పాల్గొన్నారు.

బిజెపిని విమర్శిస్తే నమ్ముతారా?
సిఎం కెసిఆర్‌కు మధుయాష్కీ ప్రశ్న

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఇన్ని రోజులు బిజెపితో అంటకాగి ఇప్పుడు విమర్శిస్తే ప్రజలు మిమ్ముల్ని నమ్ముతారా? అని సిఎం కెసిఆర్‌ను కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ ప్రశ్నించారు. కూట్లో రాయి తీయలేని వాడు...ఏట్లో రాయి తీస్తానన్నట్టు టిఆర్ఎస్ ప్లీనరీలో కెసిఆర్ మాట్లాడారని విమర్శించారు.ఆయన జీవితమే మోసంతో ప్రారంభమైందని విమర్శించారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేత జగదీశ్వర్‌తో కలిసి మధుయాష్కీ విలేకర్లతో మాట్లాడారు. మంత్రులు తలసాని శ్రీనివాసయాదవ్, గంగుల కమలాకర్, దానం నాగేందర్ వంటి ఉద్యమ ద్రోహులను పక్కన పెట్టుకుని కెసిఆర్ ఫ్లీనరీ నిర్వహించారని ఆరోపించారు. తమది ఉద్యమ పార్టీ అన్న కెసిఆర్‌కు ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తెలంగాణకు ఏం చేశారని కెసిఆర్...దేశ రాజకీయాల్లోకి వెళతారని నిలదీశారు. టిఆర్ఎస్‌కు కెసిఆర్ విఆర్ఎస్ తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే భయంతోనే టిఆర్ఎస్, బిజెపి నాటకాలాడుతున్నాయని చెప్పారు. టిఆర్ఎస్‌కు 30 సీట్ల కంటే ఎక్కువ రావన్న సంకేతాలు వచ్చాయన్నారు. రాహుల్‌గాంధీ సభను విజయవంతం చేసేందుకు సమావేశాలు నిర్వహిస్తున్నామని, బలహీనంగా ఉన్న చోట భేటీలు నిర్వహించాలంటూ ఎంపి కోమటిరెడ్డి సూచిస్తున్నారని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

విఆర్ఒలను క్రమబద్ధీకరించాలని ధర్నా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని, విఆర్ఒలను క్రమబద్ధీకరించాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి బక్క జడ్సన్ డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని సిసిఎల్ఎ కార్యాలయం వద్ద ఆయన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్సన్ మాట్లాడుతూ విఆర్ఒలకు పేస్కేల ఇస్తామంటూ ప్రభుత్వం ఐదేండ్ల క్రితం వాగ్దానం చేసిందనీ, ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. సర్వీస్ క్రమబద్ధీకరణ చేయకుండా చెరువులు, కుంటల పర్యవేక్షణ ఉద్యోగాలు వీఆర్వోలకు ఇస్తామనడం సరైంది కాదని చెప్పారు. రెండేండ్లుగా జాబ్‌చార్ట్ లేకుండా ట్రెజరీ నుంచి జీతాలు ఎట్లా ఇస్తున్నారని ప్రశ్నించారు. కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. ఇప్పటికే 200 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 2016 అక్టోబర్ నుంచి ప్రమోషన్లు లేవన్నారు. పేదలు, ఎస్‌సి, ఎస్‌టిల భూములను దోచుకునేందుకే రాష్ట్ర ప్రభుత్వం సిసిఎల్ఎకు శాశ్వత కమిషనర్, ప్రిన్సిపాల్ సెక్రటరీ, అడిషన్ సెక్రటరీ వంటి పోస్టులను భర్తీ చేయడం లేదని విమర్శించారు. క్షేత్ర స్థాయిలో కీలకమైన రెవెన్యూ విధులను నిర్వహించడానికి వ్యవసాయ క్లస్టర్ల మాదిరిగా రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ కేడర్‌లో అదనపు సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న డిప్యూటీ కలెక్టర్ల పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ కుర్మా, దుగ్గల వేణు తదితరులు పాల్గొన్నారు.

LAURUS Labs
Knowledge . Innovation . Excellence

Laurus Labs Limited

Regd.Office: Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531 021, Andhra Pradesh, India.
Corp.Office: 2nd Floor, Serene Chambers, Road No.7, Banjara Hills, Hyderabad - 500034, Telangana, India.
Tel: +91 40 3980 4333 ; Fax: +91 040 3980 4320 ; E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

(CIN: L24239AP2005PLC047518)

Extract of Audited Consolidated Financial Results of Laurus Labs Limited for the year ended March 31, 2022 and Unaudited Consolidated Financial results for the quarter ended March 31, 2022 which are prepared in compliance with Indian Accounting Standards.

(₹ in Crores)

SL. No.	Particulars	Quarter ended			Year ended	
		31-Mar-22	31-Dec-21	31-Mar-21	31-Mar-22	31-Mar-21
1	Total revenue from operations	1,424.83	1,028.76	1,